క్లుప్తంగా

విద్యార్థి దశ కీలకమైంది



దేవరకద్ర: విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, వ్యసనాలకు బానిస కావొద్దని ఎస్‌ఐ నాగన్న అన్నారు. బుధవారం దేవరకద్ర జెడ్పీహెచ్‌ఎస్(బాలికల)లో సైబర్ క్రైం అవేర్‌నెస్, 100 డయల్, పొదుపు, పౌష్టికాహారం వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం విద్య కోసం ఎంతో ఖర్చు చేస్తోందని, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. క్రమశిక్షణతో చదువుకోవాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి సెల్‌ఫోన్లకు వచ్చే మెసేజ్‌లా పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గీత, ట్రైనింగ్ ఎస్‌ఐ కృష్ణాజీ, హెచ్‌ఎమ్ నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

మెరుగైన విద్యా బోధన అందించేందుకు చర్యలు



మిడ్జిల్: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంఈఓ వెంకటయ్య అన్నారు. వస్పుల ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తున్న వెంకటయ్య మండల ఇన్‌చార్జి ఎంఈఓగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు.మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎంఈఓను సన్మానించాయి. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం సరస్వతి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజేందర్‌గౌడ్, నర్సింహులు, రమేష్, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పది ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

దేవరకద్ర: గూరకొండ, నార్లోనికుంట్ల సమీపంలోని కోయిల్‌సాగర్ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆరు ఇసుక ట్రాక్టర్ల పట్టుకున్నారు. బుధవారం తెల్లవారుజామున ఇసుకను నింపుకొని దేవరకద్ర వైపు వస్తుండగా పోలీసులు దాడిచేసి ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గత కొన్ని రోజులుగా ఆయా గ్రామాలను అడ్డాగా చేసుకుని పెద్ద ఎత్తున ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రతి రోజు అర్ధరాత్రి దాటితే వాగు ఇసుక ట్రాక్టర్లతో నిండి పోతుందని ఆరోపించారు. ఇసుక తరలింపును అరికట్టాలని పలువురు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

రెండు ట్రాక్టర్లు..

మహమ్మదాబాద్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గోవిందపల్లి గ్రామ సమీపంలోని వాగు నుంచి బుధవారం అర్ధరాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీసుస్టేషన్‌కు తరలించారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు



మిడ్జిల్: మండలంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్‌ఐ శివనాగేశ్వర్ నాయుడు హెచ్చరించారు. బుధవారం కొత్తూర్ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. మండలంలో ఇసుక అక్రమ రవాణాపై గ్రామస్తులు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

చల్లటి 'కుండ'



న్యూటౌన్ చౌరస్తాలో వివిధ రకాల మట్టికుండలు

- మట్టితో తయారీ
- బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు
- పేదోడి ఫ్రిజ్‌గా గుర్తింపు
- కొనేందుకు ఆసక్తి చూపుతున్న ప్రజలు
- జోరుగా సాగుతున్న అమ్మకాలు

మెట్టుగడ్డ: ఎండాకాలంలోని కుండలోని చల్లటి నీరు ఎంతో శక్తినిస్తాయి. ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభం కావడంతో కుండలను కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. పేదోడి ఫ్రిజ్‌గా గుర్తింపు పొందిన కుండలను ప్రస్తుతం వివిధ రంగుల్లో డిజైన్లతో ఆకర్షణగా తయారుచేస్తున్నారు. మట్టి కుండలోని నీళ్లతో చల్లదనంతో పాటు స్వచ్ఛమైన ఆరోగ్యం లభిస్తోంది. ఫ్రిజ్ వాటర్ కంటే మట్టికుండ నీరే ఎంతో శ్రేష్ఠమని పెద్దలు చెబుతారు. ఫ్రిజ్ నీళ్ల ఎన్ని తాగినా దాహం తీరదు. వేసవిలో మన దాహార్తిని తీర్చడంతో పాటు బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది మట్టికుండ.

మట్టితో తయారు చేయడంతో..

మట్టితో తయారు చేయడంతో ఇందులోని నీరు ప్యూరిఫైడ్ నీటితో సమానం అని నిపుణుల చెబుతున్నారు. నీటిలో ఎలాంటి మలినాలు ఉన్నా మట్టి పీల్చుకొని మనకు స్వచ్ఛమైన నీటిని మట్టికుండ అందిస్తుంది. అందుకే చలివేంద్రాల్లో కూడా కుండలోనే నీరు ఇస్తారు. కుండ ను తయారుచేసే మట్టిలో కాల్షియం, ఐరన్, మెగ్నిషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి నీటిలోకి వెళ్లి అదనపు పోషక ప్రయోజనాలు అందిస్తాయి. వేసవిలో ఎక్కువగా ఇబ్బంది పెట్టేది డీహైడ్రేషన్ సమస్య మట్టికుండలోని నీరు తాగడంతో శరీరం డీహైడ్రేట్ కాకుండా జాగ్రత్త పడొచ్చు.

ఆరోగ్యానికి చాలా మంచిది



మట్టికుండలోని నీరు తాగడంతో ఆరోగ్యానికి చాలా మంచిది. పదేళ్లుగా మేము ఇంట్లో మట్టి కుండను వాడుతున్నాం. వేసవి కాలం వచ్చిందంటే కుండ నీటికే ప్రాధాన్యం ఇస్తాం. ఫ్రిజ్ నీరు తాగితే దాహార్తి తీరదు. అందుకే మట్టికుండ నీటిని తాగుతాం.

– వెంకటేష్ గౌడ్, స్థానికుడు, మహబూబ్‌నగర్

18 సంవత్సరాలుగా అమ్ముత్నున్నా..



పాలమూరులో 18 సంవత్సరాలుగా మట్టికుండలను అమ్ముతున్నా. మొదట్లో అంతగా మట్టికుండలను తీసుకునేవారు కాదు. కానీ ఇప్పుడు అన్ని సీజన్లలో కుండలను కొంటున్నారు. వేసవి కాలంలో గిరాకీ అధికంగా ఉంటుంది.

– రాములమ్మ, కుండల వ్యాపారి, మహబూబ్‌నగర్

యూనిఫాంలను నాణ్యతగా కుట్టాలి

- డీఆర్‌డీఏ ఏపీడీ జోజప్ప
- మహిళలకు కుట్టుపై శిక్షణ



శిక్షణను పరిశీలిస్తున్న డీపీఎం ఆలూరిచెన్నయ్య

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): విద్యార్థులకు కుట్టే యూనిఫాంలను నాణ్యతగా కుట్టాలని డీఆర్‌డీఏ ఏపీడీ జొజప్ప అన్నారు. బుధవారం స్థానిక జిల్లా మహిళా సమాఖ్య భవనంలో మహిళలకు కుట్టులో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేసే యూనిఫాంలను మహిళా సంఘాల ద్వారా కుట్టించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మహిళలకు కుట్టులో శిక్షణ ఇస్తున్నామన్నారు. జిల్లాస్థాయిలో శిక్షణ పొందిన టీఓటీ శిక్షకులు మండలస్థాయిలో శిక్షణ ఇస్తారన్నాని అన్నారు. ఈ శిక్షణలో యూనిఫాంలు కుట్టడంతో పాటు బట్ట కట్టింగ్, కాజాలు తదితర అంశాలపై శిక్షణ ఇస్తారని తెలిపారు. కుట్టే క్రమంలో మహిళలు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎం ఆలూరిచెన్నయ్య, రమేష్ పాల్గొన్నారు.

పట్టాల పంపిణీలో నిర్లక్ష్యం

- ప్రజా సమస్యలపై సీపీఎం సర్వే



క్రిస్టియన్‌పల్లిలో శివారు డబుల్ బెడ్‌రూం కాలనీలో సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: సీపీఎం చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం 310 డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేసిందని, కానీ నేటికీ ఇళ్ల యజమానులకు పట్టాలు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం చూపుతోందని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి చంద్రకాంత్ ఆరోపించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం క్రిష్టియన్‌పల్లి రెవెన్యూ వార్డు శివారులో గల డబుల్ బెడ్‌రూం కాలనీలో సర్వే నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీల్లో సమస్యలు ఉన్నాయని, రేషన్ కార్డులు, గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్ వంటి పథకాలు అర్హులకు అమలు కావడం లేదన్నారు. ఆరు గ్యారెంటీలు అమలయ్యేదాకా అనేక రకాల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నాయకులు రాజ్‌కుమార్, అనురాధ, మాణిక్‌రావు, నర్సింగ్‌రావు, కొండమ్మ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ స్థాయిలో రెడ్‌క్రాస్, ఎస్‌వైపీఓ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు రక్తదాన శిబిరానికి సంబంధించిన బ్రోచర్‌ను బుధవారం ఆయన పీయూలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, కుమారస్వామి, పర్వతాలు, యాదరాజ్, గాలెన్న, రవికుమార్, ఈశ్వర్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



గండేడ్: మండలంలోని రెడ్డిపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కృష్ణారెడ్డి, అంజిలయ్య, లింగయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భగవంతురెడ్డి, రఘురాంరెడ్డి, సాయిలు, వేణుగోపాల్, గోవర్ధన్‌రెడ్డి, కృష్ణయ్య, నారాయణ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): రాష్ట్రంలోని ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని టీజీఓ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. క్యాబినెట్ సబ్ కమిటీ మీటింగ్‌ను వెంటనే ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన ఆర్థికేతర డిమాండ్లు అన్నింటిని వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 1 నుంచి 30వ తేదీ వరకు వివిధ రూపాల్లో నిరసనలు చేపడుతామని హెచ్చరించారు.

ఆశా వర్కర్‌కు న్యాయం చేయాలి

నారాయణపేట టౌన్: జగిత్యాల జిల్లాలో లైంగిక దాడికి గురైన ఆశా వర్కర్‌కు న్యాయం చేయాలని జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకురాలు బాలమణి డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆరోగ్యకేంద్రం వద్ద ఆశా వర్కర్స్‌తో కలిసి ప్లకార్డులతో నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు.

మహిళలకే ఆరోగ్య సమస్యలు



ప్రతిభను సన్మానిస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు

మహబూబ్‌నగర్ రూరల్: దేశంలో ఎక్కువ ఆరోగ్య సమస్యలు మహిళలకే ఉన్నాయని, ప్రతిఒక్క మహిళ తినే ఆహారాన్ని పౌష్టికంగా తీసుకోవాలని సుశ్రుత ప్రజా వైద్యశాల ఎండీ డాక్టర్ ప్రతిభ సూచించారు. బుధవారం మండలంలోని మాచన్‌పల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, మాచన్‌పల్లి గ్రామ మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు-పరిష్కార మార్గాలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిభ మాట్లాడుతూ భారతదేశంలో క్యాన్సర్ వ్యాధి అత్యధికంగా మహిళలకే వస్తుందన్నారు. దీన్ని అరికట్టడానికి ప్రతి మహిళా ముందుగానే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ప్రతిరోజు గుడ్లు, పాలు, ఆకు కూరలు అధిక శాతంలో తినాలని సూచించారు. అనంతరం డాక్టర్ ప్రతిభను శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, మండల మహిళా సమాఖ్య ఏపీఎం మాధవి, సీసీ నాగలక్ష్మి, గ్రామ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం అరుంధతి పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం



మాట్లాడుతున్న నేషనల్ జస్టిస్ ఫోరం చైర్మన్ నారగోని

మహబూబ్‌నగర్ రూరల్: బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం కావాలని బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండుయాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 'ఓటుహక్కు బీసీల ఓటు బీసీలకే' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలు రాష్ట్రంలో ఉన్నారన్న విషయాన్ని మరిచి కులగణనలో తప్పుడు లెక్కలు చూయించే ప్రయత్నిస్తుందని ఆరోపించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం సకల జనుల సర్వేలో ఏ లెక్కలు అయితే చూయించిందో వాటి ఆధారంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అత్యధిక శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. నేషనల్ జస్టిస్ ఫోరం చైర్మన్ నారగోని మాట్లాడారు. సంఘం మహిళావిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ మహేంద్ర, రాష్ట్ర కోశాధికారి అరుణ్‌కుమార్, నాయకులు భీమేష్, కృష్ణ, సుజిత్‌యాదవ్, మల్లేష్ యాదవ్, దీపక్, ఎం.కృష్ణ, రాము పాల్గొన్నారు.

వర్గీకరణ తరువాతే ఫలితాలు విడుదల చేయాలి

- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు



జడ్చర్లలో దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

జడ్చర్ల టౌన్: రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్–2 పరీక్షల ఫలితాలు నిలుపుదల చేసి ఎస్సీ వర్గీకరణ తరువాతే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మందకృష్ణ పిలుపుమేరకు నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలను బుధవారం ప్రారంభించారు.తెలంగాణలోని యావత్తు మాదిగ జాతి సమాజానికి ఇచ్చిన మాటను నిలుపుకోకుండా మాల లీడర్ల ఒత్తిడి మేరకే గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేశారని దీక్షలో పాల్గొన్న నాయకులు ఆరోపించారు. మంత్రివర్గంలోనూ మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టి ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి ప్రయత్నిస్తామన్నారు. దీక్షలకు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పాలాది సారిక సంఘీభావం ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి జంగయ్య మాదిగ, సీనియర్ నాయకులు కొంగళి నాగరాజు,

ధర్నాచౌక్‌లో..

మహబూబ్‌నగర్ రూరల్: ఎస్సీ వర్గీకరణ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలను, నియామకాలను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ నాయకుడు పోలే బాలయ్య, బాలరాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగ ఫలితాలను, నియామకాలను చేపట్టరాదన్నారు.

ఫలితాలను వాయిదా వేయాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఎస్సీ వర్గీకరణ అయ్యేంత వరకు గ్రూప్స్ ఫలితాలు ఇవ్వకూడదని, తక్షణమే ఇచ్చిన ఫలితాలను వాయిదా వేయాలని ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్ డిమాండ్ చేశారు. పీయూ ముఖద్వారం వద్ద ఏర్పాటుచేసిన నిరసనలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టే క్రమంలో ఇలాంటి పనులు చేయడంతో అన్యాయం చేయడమే అన్నారు.

ఎయిడ్స్‌పై కళాజాతా ప్రదర్శన

కోయిల్‌కొండ: జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కోయిల్‌కొండ, వింజామూర్ గ్రామాల్లో బుధవారం ఎయిడ్స్‌పై స్వర మాధురి జానపద కల్చరల్ అసోసియేషన్ కళాకారులు కళాజాతా ప్రదర్శించారు. కళాకారులు పాటలు పాడుతూ పల్లె సుద్దుల ద్వారా హెచ్‌ఐవీ సోకే విధానాలను వివరించారు. కళాకారులు శ్రీనివాస్, నర్సింహా, చెన్నయ్య, వెంకటేష్, వెంకటస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయం



స్టడీ మెటీరియల్‌ను అందిస్తున్న ఎంఈఓ సుధాకర్, తదితరులు

రాజాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారికి కావాల్సిన స్టడీ మెటీరియల్‌ను అందించడం అభినందనీయమని ఎంఈఓ సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని తిర్మలాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు తిర్మలాపూర్ పూర్వ విద్యార్థి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గిరిగౌడ్ 60 మందికి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈసందర్భంగా దాతను పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆదిబసవేశ్వరస్వామి ఉత్సవాలు



నవాబుపేట పల్లెగడ్డ సమీపంలోని ఆదిబసవేశ్వరాలయం

(ఇన్‌సెట్లో) ఆదిబసవేశ్వరుడు

నవాబుపేట: మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో పల్లెగడ్డ గ్రామ శివారులో స్వయంభూగా ఆదిబసవేశ్వరస్వామి వెలిశారు. స్వామివారి ఉత్సవాలు గురువారం నుంచి ప్రా రంభం కానున్నాయి. ప్రతి ఏటా ఉత్సవాలు హోలీకి ముందు రోజు ఉత్సవాలు ప్రారంభిస్తారు. గురువారం ప్రారంభమయ్యే సోమవా రం ముగుస్తాయి. 13న ప్రభోత్సవం, 14న రథోత్సవం, 15న శకటోత్సవం, 16న అగ్నిగుండం, 17న శివపార్వతుల కల్యాణంతో ఉత్సవాలు ముగుస్తాయని పూజారి శ్రీశైలం, కార్యక్రమ నిర్వాహకులు జంగయ్య, రాజలింగం, ధర్మకర్త భూపాల్‌రెడ్డి తెలిపారు. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల దాదాపుగా 70 గ్రామాల ప్రజలు వస్తుంటారు. దాదాపుగా 40 గ్రామల ప్రజలు ఇంటికి ఒకరు చొప్పున విధిగా వచ్చి దేవాలయంలో టెంకాయ కొట్టాలన్న ఆనవాయితీ ఇక్కడ ఉండటంతో అన్ని గ్రామాల ప్రజలు మా ఊరి జాతరగా పిలుస్తుంటారు.

భూమాతను కాపాడుకుందాం

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సుకన్య



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా. సుకన్య

జడ్చర్ల టౌన్: ప్రతిఒక్కరం బాధ్యతగా భూమాతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సుకన్య పిలుపునిచ్చారు. తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో ప్రారంభమైన ఎన్‌ఎస్‌ఎస్3 యూనిట్ ప్రత్యేక శిబిరంను ఆమె బుధవారం ప్రారంభించి మాట్లాడారు. భూమాతను కాపాడుకోవాలంటే మన జీవన విధానంలో సమూలమైన మార్పులు రావాలన్నారు. మన ప్రతిచర్య పర్యావరణ హితంగా ఉండాలన్నారు. శిబిరం 7రోజుల పాటు కొనసాగనున్నందున పర్యావరణ హిత కార్యక్రమాలు చేయాలన్నారు. చెట్లకు పాదులు చేయటం, ఔషధమొక్కల నర్సరీ ఏర్పాటు, చెత్తచెదారంతో కంపోస్ట్ తయారీ, మొక్కలు నాటాలన్నారు. న్నారు.ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్–3 ప్రోగ్రాం అధికారి డా.సదాశివయ్య, వైస్ ప్రిన్సిపాల్ నర్మద, 50మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

కారుకొండలో దంత వైద్యశిబిరం

నవాబుపేట: మండలంలోని కారుకొండ పాఠశాలలో బుధవారం ఎస్‌వీఎస్ డెంటల్ కళాశాల, ఆస్పత్రి ఆధ్వర్యంలో దంత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 317మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. హెచ్‌ఎం దశరత్‌నాయక్ తదితరులున్నారు.

జనాభాకనుగుణంగా బడ్జెట్ కేటాయించాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం రూ.3లక్షలు అందిస్తామని ప్రకటించడం అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో మైనార్టీల సంక్షేమం కోసం ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

పీయూలో కోఆర్డినేటర్ల నియామకం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీ(పీయూ)లో అకాడమిక్ కోఆర్డినేటర్‌గా ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ అధ్యాపకుడు సిద్ధరామగౌడ్, ఫార్మసి అధ్యాపకురాలు సుజాతను నియమిస్తూ బుధవారం వీసీ శ్రీనివాస్ ఉత్తర్వులను జారీచేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ చెన్నప్ప, చంద్రకిరణ్, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

విద్యార్థిని అదృశ్యం

మహబూబ్‌నగర్ క్రైం: ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థిని కన్పించకుండాపోవడంతో కుటుంబ సభ్యులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. టూటౌన్ సీఐ ఇజాజుద్దీన్ తెలిపిన వివరాలు.. జిల్లాకేంద్రంలోని ఓ వసతిగృహంలో ఉంటూ ఇంటర్ చదువుతున్న విద్యార్థిని అదృశ్యమైంది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓ యువకుడిపై కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

యువకుడు ..

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు అదృశ్యమైనట్లు ఎస్‌ఐ వేణు తెలిపారు. గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాదర్ అనే యువకుడు స్క్రాప్ బిజినెస్ చేసేవాడు. ఈక్రమంలో గత నెల 28వ తేదీ రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి పడుకున్నాడు. తెల్లవారుజామున ఖాదర్ ఇంట్లో కనిపించలేదు. కుటుంబీకులు బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో తండ్రి మహమ్మద్ ఖలీమ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రేపు అయ్యప్ప ఆలయంలో రుద్రాభిషేకం

జడ్చర్ల టౌన్: గంగాపురం రోడ్డులోని అయ్యప్ప ఆలయంలో శుక్రవారం అయ్యప్పస్వామి జన్మదినం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవాసమితి అధ్యక్షుడు రంజిత్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6గంటలకు విశేషంగా పంచామృత రుద్రాభిషేకం నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలోని బీకేరెడ్డి కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయ దంపతులు శోభ, కరుణాకర్‌గౌడ్ తమ పిల్లల పుట్టిన రోజును పురస్కరించుకొని బుధవారం 20 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు.

జేఎల్ నియామకపత్రం అందుకున్న వెన్నచేడ్ వాసి



గండేడ్: మండలంలోని వెన్నచేడ్ గ్రామానికి చెందిన రాజశేఖర్ బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా జేఎల్(జూనియర్ లెక్చరర్) నియామక పత్రాన్ని అందుకున్నారు. సీఎంతో పోస్టింగ్ ఆర్డర్‌ను అందుకోవడం సంతోషంగా ఉందని రాజశేఖర్ తెలిపారు. ఆయన్ను గ్రామ మాజీ సర్పంచ్‌లు పుల్లారెడ్డి, గోపాల్ అభినందించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



మెట్టుగడ్డతండాలో స్వయం పాలన దినోత్సవంలో విద్యార్థులు

నవాబుపేట: విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బుధవారం మండలంలోని మెట్టుగడ్డతండా ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమ గురువుల పాత్రతో పాటు మండల, జిల్లా స్థాయి అధికారులు పాత్రలు వేసి అందరి మన్ననలు పొందారు. ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు అందించారు. పాఠశాల హెచ్‌ఎం విష్ణు, గ్రామస్తులు పాల్గొన్నారు.